News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :50 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

తుక్కుగూడలో 'న్యాయపత్రం' పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ... ఐదు న్యాయసూత్రాలివే...!

- యువతకు ఏడాదికి రూ.1 లక్ష వచ్చేలా ఉపాధి కల్పిస్తామని హామీ
- నారీ న్యాయ్‌లో భాగంగా పేదింటి మహిళకు రూ.1 లక్ష ఇస్తామన్న రాహుల్ గాంధీ
- కిసాన్ న్యాయ్‌లో భాగంగా స్వామినాథన్ ఫార్ములా ప్రకారం మద్దతు ధర ఇస్తామని హామీ
- కార్మికులకు కనీస దినసరి వేతనం రూ.400 ఉండేలా చూస్తామన్న కాంగ్రెస్ అగ్రనేత
- తొంబై శాతం దళిత, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తామన్న రాహుల్ గాంధీ

తుక్కుగూడ 'జన జాతర' బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'న్యాయపత్రం' పేరుతో విడుదల చేసిన ఈ మేనిఫెస్టోలో ఐదు గ్యారెంటీలు ఇచ్చారు. ఐదు న్యాయసూత్రాల్లో... యువతకు శిక్షణ, మహిళల కోసం నారీ న్యాయ్, రైతుల కోసం కిసాన్ న్యాయ్, కార్మిక్ న్యాయ్, తొంబై శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సమన్యాయం అందిస్తామన్నారు.

మేడిన్ తెలంగాణ... మేడిన్ చైనాను దాటేయాలి

- బీజేపీ దేశవ్యాప్తంగా విద్వేష దుకాణం తెరిస్తే... తెలంగాణలో ప్రజలు ప్రేమ దుకాణం తెరిచారని వ్యాఖ్య
- మన మధ్య ఉన్నది రాజకీయ బంధం కాదని... ఆత్మీయ బంధం, కుటుంబ బంధమని వ్యాఖ్య
- బతికున్నంత కాలం తెలంగాణకు అండగా నిలబడతానని హామీ
- యువత పిలిస్తే మీ ముందు ఉంటానన్న రాహుల్ గాంధీ
- బిడ్డా కేసీఆర్... నేను జానారెడ్డిని కాదు, రేవంత్ రెడ్డిని.. జైల్లో చిప్పకూడు తినిపిస్తా!: సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర హెచ్చరిక
- ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్న రేవంత్ రెడ్డి
- కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్‌కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టామని వ్యాఖ్య
- కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానన్న ముఖ్యమంత్రి
- వెంట్రుక కూడా పీకలేడు అంటావా? మా కార్యకర్తలు తలుచుకుంటే ఒంటి మీద నూలుపోగు ఉండదని హెచ్చరిక

చర్లపల్లి జైల్లో.. చిప్పకూడు తినిపిస్తా

జైల్లోనే డబుల్ ఇల్లు కట్టిస్తా.. ఏదంటే అది మాట్లాడితే ఊరుకోం

కేసీఆర్.. మా కార్యకర్తలు తలచుకుంటే నీ డ్రాయర్ కూడా మిగలదు

గతంలో మా ప్రభుత్వంలో 25 లక్షల ఇళ్లు.. మీరు ఎన్ని కట్టారు?

గుజరాత్ మోడల్‌పై వైబ్రెంట్ తెలంగాణ ఆధిపత్యం చూపిస్తుంది

నమో అంటే నమ్మించి మోసం.. ఉత్తరాది, దక్షిణాది చిచ్చుకు కుట్ర

మా పాలన నచ్చితే 14 సీట్లివ్వండి.. తుక్కుగూడ సభలో రేవంత్‌రెడ్డి

చర్లపల్లి జైల్లోనే డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తా

కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

వివరాలు 2లో..

వాలంటీర్ల ద్వారానే రూ.4 వేల పెన్షన్ ఇళ్ల వద్దకే అందిస్తాం

- మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేశ్ ప్రచారం
- రేవేంద్రపాడులో రచ్చబండ కార్యక్రమం
- అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పెన్షన్ పెంచి అందజేస్తామని హామీ
- రాజకీయ లబ్ధి కోసం కుల,మతాల పేరుతో జగన్ చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం

సీకే న్యూస్ హైదరాబాద్ : వాలంటీర్లను వైసీపీ రాజకీయంగా ఉపయోగించడం వల్లే వారిపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

వివరాలు 2లో..

మీరు నాకు చెప్పే ప్రతి సమస్యను నేను చంద్రబాబుకు చెబుతాను

- నంద్యాలలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర
- ముస్లిం మహిళలతో ఆత్మీయ సమావేశం
- మీ సమస్యలు తెలుసుకునేందుకు ఒక స్త్రీగా ఇక్కడికి వచ్చానని వెల్లడి
- ముస్లింలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ అని స్పష్టీకరణ

వివరాలు 2లో..

మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికే రైతు దీక్షలు

- కరెంటు లేదు, నీళ్లు లేవు కేవలం కన్నీళ్లే మిగిలాయన్న మాజీ మంత్రి
- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికిరూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్
- చనిపోయిన అన్నదాతల కుటుంబాలకు రూ. 20 లక్షలు ఇవ్వాలన్న బీఆర్ఎస్ నేత

వివరాలు 2లో..

కేసీఆర్‌ను బద్నాం చేయాలె బీఆర్ఎస్‌ను ఖతం చేయాలె

రాష్ట్రంలో కాంగ్రెస్ రాజకీయ విధానం ఇదీ..

కేసీఆర్‌పై కోపంతో పంటలకు నీళ్లివ్వలేదు

సీఎం గుంపు మేస్త్రీ.. ప్రధాని తాపీ మేస్త్రీ

తెలంగాణ గొంతు నొక్కడమే వారి లక్ష్యం

నేతన్నల సమస్యలపైనా దీక్షలు: కేటీఆర్

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ రైతు దీక్షలు

సీకే న్యూస్ హైదరాబాద్ : "కేసీఆర్‌ను బద్నాం చేయాలె. బీఆర్ఎసను ఖతం చేయాలె. రాష్ట్రంలో కాంగ్రెస్ రాజకీయం విధానం ఇదీ. బూతులు మాట్లాడడం, నోరు పారేసుకోవడం తప్ప ఈ ముఖ్యమంత్రికి పంటలు నీళ్లిచే మొహం

వివరాలు 2లో..

మేడిన్ తెలంగాణ... మేడిన్ చైనాను దాటేయాలి

రానున్న రోజుల్లో మేడిన్ తెలంగాణ... మేడిన్ చైనా కంటే మిన్నగా ఉండాలని ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. తుక్కుగూడ 'జన జాతర' సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మేడిన్ తెలంగాణ సక్సెస్ అయ్యాక... ఆ తర్వాత మేడిన్ ఉత్తర ప్రదేశ్, మేడిన్ రాజస్థాన్... ఇలా అన్నీ విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

బీజేపీ దేశవ్యాప్తంగా విద్వేష దుకాణం తెరిస్తే... తెలంగాణలో ప్రజలు ప్రేమ దుకాణం తెరిచారన్నారు. మీకు... నాకు మధ్య ఉన్నది రాజకీయ బంధం కాదని... ఆత్మీయ బంధం, కుటుంబ బంధమని వ్యాఖ్యానించారు.

తాను బతికున్నంత కాలం తెలంగాణకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఇక్కడి యువత పిలిస్తే మీ ముందు ఉంటానన్నారు. చిన్న పిల్లవాడు పిలిచినా మీ ముందు నిలబడతానన్నారు. తాను తెలంగాణ ప్రజల సిపాయిలా ఢిల్లీలో ఉంటానన్నారు. దేశంలోని అవినీతిపరులంతా మోదీ ముందే నిలుచున్నారని విమర్శించారు.

బిడ్డా కేసీఆర్, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు... రేవంత్ రెడ్డిని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా... అంటూ మాజీ సీఎం కేసీఆర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తుక్కుగూడ 'జన జాతర' సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్‌కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టాం... కానీ ఇక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోం అని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానని వ్యంగ్యం ప్రదర్శించారు.వెంట్రుక కూడా పీకలేడు అంటావా... ఇవేం మాటలు.. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే మీ ఒంటిమీద నూలుపోగు ఉండదని హెచ్చరించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్ అన్నారు. ఆ మధ్య కొన్ని కుక్కలు మొరిగాయి... ఇప్పుడు ఓ నక్క బయలుదేరిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తాను ఓ సవాల్ విసురుతున్నానని... డబుల్ బెడ్రూంలు కట్టించిన చోట బీఆర్ఎస్ వాళ్లు ఓట్లు అడగాలని, ఇందిరమ్మ ఇళ్ళు ఉన్నచోట తాము ఓట్లు అడుగుతామన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ప్రజలను పీడించారని ఆరోపించారు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఈ పదేళ్ల కాలంలోనే వందేళ్ల విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. భాష గురించి మాట్లాడే కేసీఆర్ భాషనే సరిగా లేదన్నారు. మనకు 14 ఎంపీ సీట్లు వస్తే కేంద్రం నుంచి నిధులు వస్తాయన్నారు. బీఆర్ఎస్‌ను తొక్కిన ఉత్సాహంతో బీజేపీని తొక్కేయాలని పిలుపునిచ్చారు. గంటకో డ్రెస్ మార్చే మోదీ కావాలా? ప్రజల కోసం ఎండలో తిరిగిన రాహుల్ గాంధీ కావాలా? అని ప్రశ్నించారు.

వంద రోజుల పాలన మీ ముందు ఉన్నది... ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. 100 రోజుల పాలన నచ్చితే కాంగ్రెస్‌కు తెలంగాణలో 14 సీట్లు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఇవి కేవలం ఎన్నికలు మాత్రమే కాదని... దేశాన్ని రక్షించే ప్రయత్నమన్నారు.

చర్లపల్లి జైల్లో.. చిప్పకూడు తినిపిస్తా

హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తుక్కుగూడ జనజాతర సభ వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హెచ్చరికలు జారీ చేశారు. తమ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోనని, చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తానని అన్నారు. అధికారంపోయింది, కాలు విరిగింది.. కూతురు జైలుకు వెళ్లిందని మానవత్వంతో ఇన్నాళ్లూ మర్యాదపూర్వకంగా వ్యవహరించామని తెలిపారు. "మమ్మల్ని ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు. నేను పెద్దలు జానారెడ్డిలా కాదు. నేను రేవంత్‌రెడ్డిని బిడ్డా! నువ్వు మాట్లాడే లత్కోరు, లఫంగి మాటలకు.. అంగీ, లాగు ఊడదీసి చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా బిడ్డా! కొడుకు, బిడ్డతో కలిసి ఉండేందుకు చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తా" అంటూ రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోపిడీ దొంగల్లా, అడవి పందుల్లా పట్టి పీడించారని, పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేశారని ఆరోపించారు. తాము వెంట్రుక కూడా పీకలేమని కేసీఆర్ మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే ఆయన ము.. మీద డ్రాయర్ కూడా ఉండదని అన్నారు. ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని, గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించారో చెప్పాలని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు అడుగుతామని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు అడగాలని సవాల్ విసిరారు.

మా పాలన నచ్చితే 14 సీట్లు ఇవ్వండి..

తాను, తన మంత్రివర్గం వంద రోజుల పాలనను ప్రజల ముందు పెట్టామని, ఈ వంద రోజుల్లో తాము మంచి పాలన అందించామని భావిస్తే 14 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఒకవేళ తమ పాలన సరిగా లేదని భావిస్తే.. తమకు ఓటేయాలో వద్దో ఆలోచన చేసుకోవాలన్నారు. తాము నిజాయితీగా, కడుపు కట్టుకుని రోజుకు 18 గంటలు కష్టపడి ఆరు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. భవిష్యత్తులో మంచి పాలన అందించేందుకు ఢిల్లీ నుంచి నిధులు, అనుమతులు తెచ్చుకోవాల్సి ఉందని, అందుకోసం 14 సీట్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన సోనియాగాంధీ బిడ్డ రాహుల్‌గాంధీని ప్రధానిని చేసుకోవడానికి 14 సీట్లు ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి ముంబయికి వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ ప్రధాని కావాలా? లేక హెలికాప్టర్‌లో తిరుగుతూ, విదేశీ పర్యటనలు చేస్తూ, గంట గంటకూ డ్రెస్సులు మార్చుకుంటూ.. చెప్పిన అబద్ధం చెప్పకుండా జనాన్ని వంచిస్తున్న మోదీ ప్రధాని కావాలా? అని ప్రశ్నించారు. దీనిపై యువత ఆలోచన చేయాలన్నారు. ఏ తుక్కుగూడ గడ్డపైనైతే సోనియాగాంధీ తెలంగాణకు ఆరు గ్యారెంటీలు ఇచ్చి మూడు రంగుల జెండాను రెపరెపలాడించారో.. అదే గడ్డపైనుంచి రాహుల్‌గాంధీ ఐదు గ్యారెంటీలను జాతికి అంకితం చేశారని రేవంత్ పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తల పునాదులు బలంగా ఉండాలని, రాష్ట్రం నలుమూలలా లక్షలాది మంది కార్యకర్తలు సైనికులై కొట్లాడినప్పుడే పార్టీ నిలబడుతుందని అన్నారు. కార్యకర్తల శ్రమ, త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. గుజరాత్ మోడల్‌పై వైబ్రెంట్ తెలంగాణ ఆధిపత్యం చూపించి దేశాన్ని అభివృద్ధి పథం వైపునకు నడిపిస్తుందని చెప్పారు.

ఎంపీ అభ్యర్థులు, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థితో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్

కేసీఆర్‌ను బద్నాం చేయాలె బీఆర్ఎస్‌ను ఖతం చేయాలె

- మొదటి పేజి తరువాయి

లేదు. పైసలిచ్చే దమ్ము గానీ.. రైతు బంధు ఇచ్చే తెలివి గానీ లేదు. సీఎం గుంపు మేస్త్రీ అయితే.. ప్రధాని మోదీ తాపీ మేస్త్రీ లెక్క. ఇద్దరూ కలిసి తెలంగాణ గొంతును బంద్ చేయాలి.. సమాధి కట్టాలి.. అని చూస్తున్నారు" అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు దీక్షలు నిర్వహించారు. సిరిసిల్లతోపాటు వేములవాడలో నిర్వహించిన రైతు దీక్షల్లో కేటీఆర్ మాట్లాడుతూ ఏడు పదుల వయస్సులో ఆరోగ్యం బాగా లేకపోయినా పలు జిల్లాలకు కేసీఆర్ స్వయంగా వెళ్లి రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చారని, అదే బాటలో అన్ని నియోజకవర్గాల్లోని అన్నదాతలకు గులాబీదండు అండగా ఉందని చాటి చెప్పేందుకే రైతు దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. రుణమాఫీతోపాటు ధాన్యానికి రూ.500 బోనస్ వస్తుందన్న ఆశతో రైతులు కాంగ్రెసకు ఓటేసి గెలిపించారని అన్నారు. పాలు ఇచ్చే బర్రెను పంపించి, పొడిచే దున్నపోతును తెచ్చుకున్నామంటూ.. ఇప్పుడు తేలు కుట్టిన దొంగ లెక్క చెప్పలేక బాధ పడుతున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ రాకముందే జీవో తీసుకురావాలని తాము అడిగినా కాంగ్రెస్ నేతలు తప్పించుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామంటే.. తాము అడ్డుకోబోమని స్పష్టం చేశారు.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు

తాము అధికారంలో ఉన్నప్పుడు ఎండాకాలంలోనూ మేడిగడ్డ నుంచి సుందిళ్ల, ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోశామని కేటీఆర్ గుర్తు చేశారు. నాలుగు నెలల్లోనే పరిస్థితి తారుమారైందని, ప్రస్తుతం పంటలు ఎండే పరిస్థితి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువని కేటీఆర్ అన్నారు. "కాంగ్రెసోళ్లు కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారు. ఆయనపై కోపంతో పంటలకు నీళ్లివ్వట్లేదు. పంటలు ఎండితే కొనాల్సిన అవసరం ఉండదు..బోనస్ అసలే ఉండదు.. అందుకే కక్ష గట్టి కాళేశ్వరం కొట్టుకుపోయిందని దిక్కుమాలిన ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెసోళ్లు ఒర్రితే యూట్యూబ్‌లో చిల్లరగాళ్లు కూడా ఒర్రుతున్నారు. వాళ్ల మాటలు నమ్మవద్దు" అని సూచించారు. 2లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, రూ.500 బోనస్, 24 గంటల కరెంట్ అందుకున్న రైతులు కాంగ్రెసకే ఓటేయాలని, మిగిలిన వాళ్లు కచ్చితంగా బీఆర్ఎసకు ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు. ఎంపీ ఎన్నికల్లోనైనా మేల్కోకపోతే, మర్లపడకపోతే రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన కాగితాలు ఇస్తూ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకోవడానికి సిగ్గు లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు రూ.500 బోనస్, మహాలక్ష్మి కింద రూ.2500 ఆడబిడ్డలకు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీపై బీజేపీ నేత ఈటల మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మండిపడ్డారు. సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు మళ్లీ జరుగుతున్నాయని, వారి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే దీక్షలు చేపడుతామన్నారు.

ఫిరాయింపులను ప్రోత్సహించిందే కాంగ్రెస్

పార్టీ ఫిరాయింపులను మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీయే ప్రోత్సహించిందని కేటీఆర్ అన్నారు. ఆ పార్టీ నేతలు చెప్పేదొకటి.. చేసేదొకటి అని విమర్శించారు. రాజీనామా చేయకుండా పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటేయాలని, ఇదే అంశంపై తన మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుందని 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. కాగా, మల్కాజ్‌గిరి, చేవెళ్ల పార్లమెంటు స్థానాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 14 మంది ఎన్నికల సమన్వయకర్తల్ని బీఆర్ఎస్ నియమించింది.

మీరు నాకు చెప్పే ప్రతి సమస్యను నేను చంద్రబాబుకు చెబుతాను

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నేడు నంద్యాలలో ముస్లిం మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ, నంద్యాల మహిళలకు నమస్కారాలు అంటూ ప్రారంభించారు.

నేను రాజకీయాలు మాట్లాడడానికి ఇక్కడికి రాలేదు

ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి అస్సలాం వాలేకుం... నేను రాజకీయాలు మాట్లాడడానికి ఇక్కడికి రాలేదు. మీలో ఒక స్త్రీగా మాత్రమే మీ దగ్గరకు వచ్చాను. మీ సమస్యలు తెలుసుకునేందుకు వచ్చాను. మీరు నాకు చెప్పిన ప్రతి సమస్యను నేను చంద్రబాబుకు చెబుతాను. రంజాన్ మాసం మీకు చాలా పవిత్రమైనది. ఈ మాసంలో మీరు అల్లాను తలచుకుంటూ ఉపవాసంలో ఉంటారు. మీరు కోరుకున్న ప్రతి కోరికను అల్లా తప్పకుండా తీరుస్తారని నేను అనుకుంటున్నాను.

అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరం

నంద్యాల అంటే నాకు గుర్తుకొచ్చేది చంద్రబాబును జ్ఞానాపురం గ్రామం నుండి అక్రమంగా అరెస్టు చేసిన విధానం! ఏ తప్పూ చేయని చంద్రబాబును, రుజువులు లేకుండా అక్రమంగా అరెస్టు చేశారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని కేవలం కార్యకర్తల కుటుంబాలను పరామర్శించాలని చేపట్టాను. అన్న ఎన్టీఆర్ టీడీపీని పేద, బడుగు, బలహీనవర్గాల వారి కోసం స్థాపించారు. అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. చంద్రబాబు కూడా ఎన్టీఆర్ మార్గంలోనే పేదవారికి అనేక పథకాలు అమలు చేసి అండగా నిలిచారు. నంద్యాల అంటే నాకు గుర్తుకొచ్చేది షేక్ అబ్దుల్ సలాం, అతని కుటుంబం. వైసీపీ వాళ్ల వేధింపులు తాళలేక కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకుంది. మిస్బా చాలా చిన్న పిల్ల. చదువులో ముందుండడమే మిస్బా చేసిన తప్పా? వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక మిస్బా ఆత్మహత్య చేసుకుంది.

చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు

చంద్రబాబు మీకు గతంలో మాట ఇచ్చారంటే... దాన్ని ఆయన నిలబెట్టుకుంటారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 45 ఏళ్లు నిండిన మహిళలకు పెన్షన్లు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదు. ముస్లిం మహిళలకు దుల్హన్ పథకాన్ని రద్దు చేశారు. సబ్ ప్లాన్ అమలు చేస్తామని మాట తప్పారు. 80 శాతం వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ నేతలు ఆక్రమించేశారు....దాదాపు వక్ఫ్ బోర్డు కు సంబంధించిన 30 వేల ఎకరాలను భూకబ్జాలు చేశారు. ప్రార్థనా స్థలాలు, స్మశాన స్థలాలను కూడా వైసీపీ నేతలు అక్రమించేస్తున్నారు.

ముస్లింలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ

టీడీపీ పాలనలో షరీఫ్ ను శాసనమండలి చైర్మన్ ను చేశారు. లాల్ జాన్ బాషా ను పార్లమెంటు సభ్యుడిగా చేసింది. 11 లక్షల ముస్లిం కుటుంబాలకు రూ.140 కోట్లతో రంజాన్ తోఫాను 5 ఏళ్ల పాటు చంద్రబాబు అందించారు. మైనారిటీలకు కార్పొరేషన్ ద్వారా 44 వేల మందికి రూ.240 కోట్లను సబ్సిడీల కింద అందించారు. మైనారిటీ సంక్షేమశాఖ ద్వారా రూ.2,500కోట్లను టీడీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. 5.40 లక్షల మంది మైనారిటీ విద్యార్థులకు రూ.1000 కోట్ల లబ్ధి అందించారు. ఇమామ్ లకు రూ.5వేలు, మౌజన్ లకు రూ.3వేలు గౌరవ వేతనం అందించిన ఘనత టీడీపీది. 30,200మంది దీని ద్వారా లబ్ధి పొందారు.

పెన్షన్ల పంపిణీ చేతకాక చంద్రబాబుపై నిందలు వేస్తున్నారు

టీడీపీ అధికారంలోకి వచ్చాక చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారు. వైసీపీ ప్రభుత్వానికి పేదవాళ్లకు పెన్షన్లు ఇవ్వడం చేతకాక ఆ నెపాన్ని చంద్రబాబు, టీడీపీపై నెట్టేసి ప్రజల్లో విష ప్రచారం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రజలు వైసీపీ కుట్రలను గమనించి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయాలి..ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలి. కుటుంబాన్ని ముందుకు నడపడానికి తండ్రి ఎంత ముఖ్యమో... రాష్ట్రాన్ని ముందుకు నడపాలంటే మంచి నాయకుడు కావాలి... ఆ నాయకుడే చంద్రబాబు... అని భువనేశ్వరి స్పష్టం చేశారు.

25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు

25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన మీడియా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒళ్లంతా పొగరుతో నిండిపోయి... కళ్లు నెత్తికెక్కి... ముఖ్యమంత్రిగా అడ్డగోలుగా ప్రవర్తిస్తే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని బొంద పెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. అందుకే 104 ఎమ్మెల్యేల నుంచి 39 మందికి పడిపోయారని... ఇప్పుడు అందులోను ఇరవై, ఇరవై ఐదు మంది కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ శాఖను, ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది కేసీఆర్ అని విమర్శించారు. నిన్న కేసీఆర్ మాట్లాడిన భాష దారుణంగా ఉందని మండిపడ్డారు. లత్కోర్... రండలు... చవటలు... దద్దమ్మలు అని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ గారూ... మేమేం దొంగ పాస్‌పార్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు... గొప్ప చరిత్రతో వచ్చామని... బాధ్యతలను నిజాయితీగా నెరవేరుస్తున్నామన్నారు. మీలా కాంట్రాక్టర్లకు బ్రోకర్లుగా పని చేయలేదని విమర్శించారు. కేసీఆర్ అలా మాట్లాడినందుకు సిగ్గు.. శరం ఉండాలని ధ్వజమెత్తారు. బ్రోకర్‌గా పని చేశారన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం వైఎస్ జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారన్నారు. రూ.90వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు కట్టలేకపోయావని విమర్శించారు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో అయితే ఉరిశిక్ష వేస్తారన్నారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో నిత్యం సమీక్షిస్తున్నామన్నారు. వారి ఇబ్బందులను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

వాలంటీర్ల ద్వారానే రూ.4 వేల పెన్షన్ ఇళ్ల వద్దకే అందిస్తాం

- మొదటి పేజి తరువాయి

వందరోజుల్లో వాలంటీర్ల ద్వారానే 4 వేల రూపాయల పెన్షన్ తో పాటు ఇతర సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడు రచ్చబండ సభలో లోకేశ్ మాట్లాడుతూ... పెన్షన్ల విషయంలో జగన్ తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

"దేశంలో తొలిసారి పెన్షన్ ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్. రూ.200 రూపాయల పెన్షన్ ను రూ.2 వేలు పెంచింది చంద్రబాబు. ఎన్నికల తర్వాత రూ.4 వేలు ఇచ్చేది కూడా చంద్రబాబే. ముఖ్యమంత్రి జగన్ కుల,మతాల పేరుతో చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు. 2014-19 మధ్య ఏనాడు ముస్లిం మైనారిటీలపై దాడులు జరగలేదు. జగన్ అధికారంలోకి వచ్చాక నంద్యాలలో అబ్దుల్ సలామ్, పలమనేరులో మిస్బా ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారు, నర్సరావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణకు పోరాడిన ఇబ్రహీంను నరికి చంపారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు అమలు చేశాం. ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనాలు అందించాం. మైనారిటీల క్షేమాన్ని కాంక్షించేది ఎవరో ముస్లిం సోదరులు గుర్తించాలి. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.

దళితులపై కూడా జగన్ ప్రభుత్వం కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వం ఎస్సీల కోసం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును జగన్ పక్కన కూర్చోబెట్టి సమీక్షలు చేస్తున్నారు. జగన్ కపటప్రేమను దళితులు, మైనారిటీలు గమనించాలి" అని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమీ చేయలేకపోతున్నా

:గత ఎన్నికల సమయంలో దారుణ హత్యకు గురైన వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత నేడు మీడియాతో మాట్లాడారు. తన తండ్రి హత్య కేసులో ఐదేళ్లుగా పోరాడుతున్నానని వెల్లడించారు. చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమీ చేయలేక నిస్సహాయంగా మిగిలిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ పోరాటం తన కోసమే కాదని, సామాన్యుల కోసం కూడా అని సునీత స్పష్టం చేశారు. అవినాశ్ రెడ్డి అధికారంలోకి రాకూడదనేది తన లక్ష్యం అని పునరుద్ఘాటించారు. నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని, ఆపై ప్రజలే నిర్ణయిస్తారని అభిప్రాయపడ్డారు.

"2009కి ముందు కడప ఎంపీగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వివేకాలలో ఒకరు పోటీ చేసేవారు. వైఎస్ చనిపోయాక జగన్ ఎంపీగా ఉన్నారు. వైఎస్ మరణానంతరం పులివెందులలో పోటీపై చర్చ జరిగింది. పులివెందులలో పోటీకి భాస్కర్ రెడ్డి పేరు పరిశీలనకు వచ్చింది. అయితే, పులివెందులలో భాస్కర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వివేకా వ్యతిరేకించారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివేకాకు మంత్రి పదవి ఇచ్చింది... దీన్ని జగన్ వ్యతిరేకించారు. జగన్ కు తోడుగా ఉండాలన్న ఉద్దేశంతో వివేకా కాంగ్రెస్ ను వీడి వచ్చారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిలే పార్టీని నడిపించింది. ఉప ఎన్నికల సమయంలోనూ షర్మిల పార్టీని గెలిపించడంలో కృషి చేసింది. అయితే, షర్మిలకు ఆదరణ పెరుగుతోందని జగన్ ఆమెను పక్కనబెట్టారు. 2014లో షర్మిల కడప నుంచి పోటీ చేస్తుందని అందరూ భావించారు. కానీ ఆ ఎన్నికల్లో కడప ఎంపీ టికెట్ ను అవినాశ్ రెడ్డికి ఇచ్చారు. అవినాశ్ కు కడప ఎంపీ టికెట్ ఇవ్వడం వివేకాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓడిపోయారు. అవినాశ్ వెన్నుపోటు వల్లే వివేకాకు ఓటమి ఎదురైంది. 2019లో షర్మిలకు కడప టికెట్ ఇవ్వాలనే చర్చ వచ్చింది. కడప నుంచి నువ్వే పోటీలో ఉండాలి అంటూ షర్మిలను వివేకా ఒత్తిడి చేశారు. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలుసు. నన్ను కూడా నరికి చంపినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. వివేకా కేసులో సీబీఐ కొంత వేగంగా పనిచేస్తోందని భావిస్తున్నాను. నా వెనుక ఎలాంటి రాజకీయ పార్టీలు లేవు. వైసీపీలో ఉన్న వారు కూడా నాకు మద్దతు పలుకుతున్నారు.

నా కుటుంబంలో ఉన్నవారే హత్య చేశారనేదాన్ని మొదట నేను నమ్మలేదు. నా కుటుంబంలోని వాళ్లను పూర్తిగా నమ్మడమే నేను చేసిన పొరపాటు. అవినాశ్ రెడ్డి నిందితుడు అని సీబీఐ చెబుతోంది. కానీ జగన్ అసెంబ్లీలో అవినాశ్ రెడ్డికి క్లీన్ చిట్ ఇచ్చారు. అవినాశ్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేయకుండా రెండ్రోజులు అడ్డుకున్నారు. ఇటీవల కడప జైలుకు వెళ్లి దస్తగిరిని ప్రలోభపెట్టారు" అంటూ సునీత వివరించారు.

జగన్ పై సీబీఐ, ఈడీ కేసుల్లో జాప్యం జరుగుతోందని సునీత పేర్కొన్నారు. జగన్ కేసుల్లో పదేళ్ల తర్వాత కూడా ట్రయల్ మొదలుకాలేదంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డా:బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 05:హుజూర్ నగర్ నియజకవర్గ పరిధిలోని వివిధ మండల కేంద్రంలో కుల సంఘాల నాయకుల అధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్ ఉద్యోగి బయ్యరపు రామారావు మాట్లాడుతూ ఆయన భారత తొలి ఉప ప్రధానిగా జాతికి చేసిన సేవలను కొనియాడారు.

ఇట్టి కార్యక్రమంలో నాయకులు హుజూర్ నగర్. కౌన్సిలర్ కస్థాల శ్రవణ్ కుమార్,మాజీ జెడ్పీటీసీ గల్లా.వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ చింతిరాల.నాగయ్య,మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్ మఠంపల్లి మండలం నుంచి దళిత నాయకులు దేవ పంగు ప్రసాద్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఏసు మల్ల రాములు టెక్నికల్ అసిస్టెంట్ మేడి బుంగయ్య సైదులు శ్రీను నరసయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

మిశ్రా ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధని) ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు
- భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి,
- బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘన నివాళి.

సికె న్యూస్ ప్రతినిధి: (రాజ్ కుమార్), ఏప్రిల్ 05 హైదరాబాద్
మిధనిలో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రాం గారి 116 వ జయంతి కార్యక్రమంలో చీఫ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె ఝా పాల్గొని స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని స్వాతంత్ర సమరయోధులు మహనీయులు సమాజ సేవకులు ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని అదేవిధంగా మిదానిలో పీఎం కేర్ అనే స్కీం తెచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ గౌరీ శంకర్, డీపీఎం ముత్తు కుమార్, ప్రెసిడెంట్ సుబ్బారావు , జి ఎస్ కిష్టయ్య, ట్రెజరర్ చిరంజీవి, శ్రీనివాస్, చిన్న రంగన్న, సందీప్, వెరెందేర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు!!

పై షోరూం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

సి కె న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్), ఏప్రిల్ 05:రామంతపూర్ పై షోరూం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు పార్టీ నిర్వహించారు ఈ విధంగా పై షోరూమ్ చైర్మన్ రాజ్ కుమార్ గత 3 సంవత్సరాల నుండి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ సేవ చేయాలని మానవ దృక్పథంతో ఆలోచించి అన్ని పై షోరూంలో ఇఫ్తార్ పార్టీ విందును నిర్వహిస్తున్నారు అని యజమాన్యం వారు కోరారు రాబోయే రోజులో మరిన్ని పై షోరూ షోరూం ప్రారంభిస్తామని ప్రజలకు అందుబాటు ధరలో మొబైల్స్, టీవీ ,కూలర్, ఏసి, వాషింగ్ మిషన్ తదితర గాడ్జెట్స్ మావద్ద లభించును ఒకసారి వచ్చి ప్రదర్శించగలరని వారు కోరారు

మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో అన్నారుగూడెం, గోపాలపేట నుంచి భారీగా తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 6, (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)హైదరాబాదులోని జన జాతర తుక్కుగూడ బహిరంగ సభకు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గోపాలపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో జండాను మారెళ్ళ మల్లికార్జున రావు తో పాటు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఇంచార్జ్ తాళ్ల వెంకటేశ్వర్లు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా ఫ్రాన్సిస్, కొంగల లక్ష్మయ్య, గొడ్ల రవి, గొడ్ల ప్రసాద్, గొడ్ల కోటి, ఇసనపల్లి బాబు, కొత్తపల్లి విజయ్, గొడ్ల రాకేష్, బోల్లేపోగు నరసింహారావు, గొడ్ల ప్రభాకర్ రంగ,కొత్తపల్లి వెంకటయ్య, కందుల రామకృష్ణ, రెంటపల్లి రాంబాబు, నరేష్,కొంగల యాకోబు, అన్నమయ్య, జనార్దన్, తిరపత రావు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి .సంక్షేమం . రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించండి.

- ఎమ్మెల్సీ మేరుగా మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి

సికె న్యూస్ తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి:ఎన్నికలలో ప్రచారంలో భాగంగా గూడూరు మున్సిపాలిటీలోని శుక్రవారం సాయంత్రం 10 వార్డులలో ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ రేవంత్ చక్రవర్తి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరి పాలన సాగిస్తున్నారని,మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసేలాఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.మహిళల సంక్షేమానికి వైయస్ఆర్ చేయూత,వైయస్ఆర్,ఆసరా,కాపు నేస్తం,అమ్మబడి,జగనన్న తోడు, వైయస్సార్ సున్నావడ్డీ,డ్వాక్రా రుణాలు తదితర పథకాల ద్వారా మహిళల ఆర్థిక సాధికా రతగా పెద్దపేట వేస్తున్నారని తెలిపారు.అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మెరుగ మురళీధర్ ను ఆదరించాలని అత్యధిక మెజార్టీతో తన తండ్రి విజయానికి దోహదపడాలన్నారు. ప్రజల ముంగిట పాలనకే సచివా లయం,వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలి పారు.రాష్ట్ర అభివృద్ధి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని కొన్నియాడారు.జగనన్న విద్యా దీవెన పథకంద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందిం చారని తెలిపారు.విదేశీ పెట్టుబడులతో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యో గ యువతకు ఉపాధి కల్పించాల ని తెలిపారు.దేశంలోనే మొట్టమొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీవైద్యం అందించడంజరిగిందన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజేయడం జరిగిందన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందించాం న్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్పటికే వైద్యా న్ని ప్రజలవద్దకు చేర్చిన ముఖ్య మంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామా ల్లోకి తెచ్చారన్నారు .డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ,108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందిస్తే,ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని మరింత చేరువ చేర్చారని కొనియాడారు. ప్రజల సుఖ సంతోషాలే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని,అవ్వ తాతలు,వితం తువులు,వికలాంగులకు దేశం లోనే రూ"3 వేలు పెన్షన్ అందిస్తు న్న ఏకైకరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ ఘనత ఒక సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కు తుందన్నారు.జగన్మోహన్ మోహన్ రెడ్డి,పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నార న్నారు.జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నా రు.

ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడిశ్రీనివాసులు తిరుపతి జిల్లా, బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. హర్ష గౌడ్,, ప్రశాంత్ రెడ్డి,, శివ చైతన్య,,అన్నం మురళి,,సూర్య గౌడ్,మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ. అల్తాఫ్ షబ్బీర్ భాష ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య. సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్ శ్రీధర్ రెడ్డి, చింతల శ్రీనివాసులు. శివ.. గురవయ్య ,మురళి , పూర్ణ తదితరులు పాల్గొన్నారు

విరిగిపోయిన స్థంభంతో ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదం.

- విద్యుత్ ప్రమాదాలకు గురై సర్వం కోల్పోయిన బాధితుల బాధలు కనబడటం లేదా.
- ఏజెన్సీ ప్రజల ప్రాణాలు అంటే ఇక్కడ అధికారులకు లెక్క లేదా
- 15 సంవత్సరాలుగా ప్రజలు మొత్తుకుంటున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు
- సింగ సముద్రం గ్రామంలో కొత్త కరెంటు స్తంభాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి ప్రజలను ప్రమాదాల భారీ నుండి రక్షించాలి.
- సిపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండలం కమిటీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,చర్ల మండలంలోని సింగసముద్రం గ్రామంలో గత 15 సంవత్సరాల కాలంగా ఒక శిథిలావస్థకు చేరిన కరెంటు స్తంభంతో అక్కడి స్థానిక ప్రజలు భయ భ్రాంతులకు గురవుతూ బ్రతుకుతున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగ సముద్రం గ్రామంలో గత 15 సంవత్సరాల క్రితం ఒక కరెంటు స్తంభం శిథిలావస్థకు చేరి తల భాగం విరిగి పోవడంతో డిపార్ట్మెంట్ ఫిటింగ్ తో ఉన్న కరెంటు వైర్లు మొత్తం కూడా ఒక్కసారిగా క్రింద పడడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమై తాత్కాలికంగా నాటుకట్లతో విద్యుత్ సప్లై ఉన్న వైర్లని మొత్తాన్ని ఆ విరిగిన స్తంభానికే కట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఆనాటి నుండీ ఈనాటి వరకు అదే సమస్యతో బాధపడు తున్నటువంటి బాదిత ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. చర్ల మండలంలో గతంలో విద్యుత్ ప్రమాదాల వల్ల ఎన్నో ఇల్లు కాలిపోయి బాధిత ప్రజలు రోడ్డున పడ్డారని సర్వం కోల్పోయారని అన్నారు. ఈ కరెంటు వైర్లు స్తంభం విరిగిపోవడం వల్ల కరెంటు వైర్ల నుంచి అప్పుడప్పుడు నిప్పులు వస్తున్నాయని షార్ట్ సర్క్యూట్ అవుతుందని అన్నారు. ఏదో ఒక రోజు ఈ గ్రామంలో ఉన్న గడ్డి గుడిసెలు విద్యుత్ ప్రమాదానికి గురి కావడం ఖాయమని ఒకవేళ అదే జరిగి ప్రజలకు నష్టం జరిగితే ఖచ్చితంగా విద్యుత్తు అధికారులే దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల పట్ల అంత చులకన భావం చూపిస్తున్నారని మండిపడ్డారు. కరెంటు స్తంభ విరిగి పోయి ఇన్ని సంవత్సరాలు అవుతున్న ఒక్క కరెంటు స్తంభం వెయడానికి అధికారులకు చేతకా లేదా అని ప్రశ్నించారు. ఇదేనా ఏజెన్సీ ప్రజల పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి తక్షణమే అధికారులు స్పందించి ఈ పొంచి ఉన్న ప్రమాదాన్ని పరిష్కరించి అక్కడ స్థానిక ప్రజల ప్రాణాల్ని కాపాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ స్థానిక అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సౌందర్య, రాజు, స్వరూప, వెంకటమ్మ, ఆదెమ్మ, నారాయణ, పార్టీ మండల నాయకులు చెన్నం మోహనులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలి.

- వరి పంటకు 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలి.
- ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి.
- రైతు సమస్యల పై రైతులకు ఇచ్చిన హామీల అమలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన. ఆర్డీవో కు వినతి పత్రం సమర్పణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పిలుపుమేరకు రాష్ట్రంలో రైతాంగ ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండిపోతున్న పంట పొలాల రైతుల ఆవేదన పై రైతులకు ఇచ్చిన హామీలు అమలు కొరకు టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం రెవిన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ .మానె రామకృష్ణ. గొడవర్తి నరసింహమూర్తి .తాండ్ర వెంకట రమణారావు . వాసు రాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ప్రజలకు అమలు గాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని కేవలం గత ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే మేడిగడ్డ ప్రాజెక్టు వ్యవహారం చూపించి రైతులకు నీరు వదలకుండా కక్షపూరితంగా పంట పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండ బెట్టిందని రైతుల ఉసురు కాంగ్రెస్ కి తప్పకుండా తగులుతుందని అన్నారు. ఎన్నికల్లో వరి పంటకు 500 రూపాయలు బోనసిస్తామని చెప్పి 4 నెలల కాలంలో ఐదు రూపాయలు కూడా బోనస్ ఇవ్వలేదని ఆరోపించారు.

డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు మేలుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేంత వరకు బిఆర్ఎస్ నిష్క్రమించని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు. పిల్లారి శెట్టి మురళి .డర్రా దామోదర్ .సత్యనారాయణ. దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యాలు. దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి. టిఆర్ఎస్ పార్టీ చర్ల మండలం నాయకులు దొడ్డి తాతారావు. అజీజ్ రాము .అయినవోలు పవన్ కుమార్. తెల్లం లక్ష్మీనారాయణ .పంజా రాజు .కాకి అనిల్. కృష్ణ. దుమ్ముగూడెం మండల కార్యదర్శి కణితి రాముడు. ఉబ్బా వేణు. జానీ పాషా. దామెర్ల శ్రీను . లంకా శివ. భద్రాచలం మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్. కోటగిరి ప్రబోధ్ కుమార్ .కోలా రాజు మహిళా నాయకులు సీతామహాలక్ష్మి .గుంజ ఏడుకొండలు .లంకపల్లి విశ్వనాథ్ .దారపునేని రాంబాబు .రామకృష్ణ. శివ. గుంజ బాబు .తదితరులు ఉన్నారు.

ఈనెల 10లోపు దరఖాస్తు చేసుకోండి'

సికె న్యూస్ గుంతకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)
పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలు రాయదలచిన విద్యార్థులు ఈనెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎగ్జామినేషన్ కో-ఆర్డినేటర్ అశ్రఫ్ అలీ శుక్రవారం తెలిపారు . పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులతో పాటు పాసైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక కళాశాలలో దరఖాస్తుల దారులకు కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

- భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. చర్ల మండలం ఆర్.కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీరామచంద్ర హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చిన్నప్పటి నుంచే విద్యలో ఉన్న మెలకువలను నేర్చుకొని దశలవారీగా విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. మారుమూల ఏజెన్సీ నుంచి బాలబాలికలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.

రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రముఖ న్యాయవాది కోటా దేవదానం మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అందుకు గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

సీనియర్ లెక్చరర్ తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ... తన శిష్యుడు కృష్ణమోహన్... ఎంతో సదాశయంతో నిర్వహిస్తున్న... విద్యా సేవలను అభినందించారు. విద్యార్థులు ప్రగతి బాట పట్టినప్పుడే... గురువులకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్ర హైస్కూల్, కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు దర్శి శెట్టి కృష్ణమోహన్, గ్రామస్తులు గొట్టిముక్కల సీతారామరాజు, మందపాటి సూర్యనారాయణ రాజు, గొర్ల రాజబాబు, కూరపాటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు

మేమంతా సిద్ధం సభకు అనుమతులు మంజూరు

06 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)సీఎం జగన్ మోహన్ రెడ్డి నిర్వహించనున్న బస్సు యాత్ర, మేమంతా సిద్ధం సభకు అనుమతులను జిల్లా కలెక్టర్ ఏ యస్ దినేష్ కుమార్ శనివారం మంజూరు చేసారు శనివారం నాడు జిల్లా కలెక్టర్ కలిసి,6,7,8, తేదీలలో ప్రకాశం జిల్లాలో జరిగే మేమంతా సిద్ధం పోగ్రామ్ సంబందించి ముఖ్యమంత్రి %ూ% జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో బస్సు యాత్ర ప్రవేశించిన దగ్గర నుండి రోడ్డు షోలు సమావేశాలు, మీటింగులు లకు సంబందించిన కార్యక్రమలు వివరాలు ను జిల్లా దాటే వరకు జిల్లా స్థాయిలో అనుమతులు కోరుతూ వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి అనుమతి కోరుతూ పంపిన లెటరు ను ఈ రోజు ఉదయం జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ %ూూ% దినేష్ కుమార్ , మరియు %ణ=ూ% రామిశెట్టి శ్రీ లత నకు అనుమతులు కోరుతూ ఇచ్చిన లెటరును,వైసీపీ జిల్లా పార్టీ ఎలక్షన్ రీప్రజెంటివ్ దామరాజు క్రాంతికుమార్ జిల్లా కలెక్టర్ వారికి ఇవ్వటం జరిగింది, జిల్లా కలెక్టర్ పరిశీలించి అనుమతులు ఇవ్వటం జరిగింది.

ఈ లెటర్ ను వైసీపీ జిల్లా పార్టీ రీప్రజెంటీటివ్ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్ వారిని ఇచ్చినారు



రామ భక్తులకు ఉచితంగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చెయ్యాలి.

పరశురాం పరివార్ హిందూ సంస్థ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో కొన్ని సమస్యల మీద గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వంశీకి వినతిపత్రం ఇచ్చారు. రామాలయం చుట్టూ ప్రక్కల రామ భక్తులకు ఉచిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని, ఆలయము నకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం గోదావరి లో స్నానం చేయు ఘట్ వద్ద శాంపోలు, సబ్బులు, విడిచిన వస్త్రాలు (నదిలో వేయకుండా) ప్లాస్టిక్ సంబంధిత వాడకాలను నిషేధించేలా చర్యలు తీసుకోవాలని, ఆలయం కు వచ్చే భక్తుల వాహనాలకు ప్రవేశ మార్గాలలో చెల్లించే ఆశీలు భక్తుల సౌకర్యార్థం ధరలు తగ్గించాలని, రామాలయ పరిసరాలలో పార్కింగ్ కూడా ఆలయం చుట్టూ కాకుండా ఒకే చోట ఏర్పాటు చెసేలా చూడగలరని పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, భద్రాచలం భాద్యులు శ్రీను, యోగనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో జోరు పెంచిన మేరిగ మురళీధర్ గత అనుభవాలతో పరిస్థితులను బట్టి అడుగులు

- ఒక్క రోజులోనే పది పంచాయతీల్లో సుడిగాలి పర్యటన

తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి :
పట్టణంలో కుమారుడు, రూరల్ లో తండ్రి ప్రచార జోరు
వైఎస్ఆర్ పార్టీ శ్రేణుల్లో ఊపందుకున్న ఉత్సాహం
పరిణితి చెందిన నాయకుడిగా మరోసారి నిరూపణ
ఎక్కడ పార్టీ సభలో జరిగిన నాయకులందరూ భాగస్వాములు
బేధాభిప్రాయాలు లేని ఒకే వర్గంగా గూడూరు వైకాపా
తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు పెరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి అంతు పట్టని రీతిలో ఇప్పటివరకు పక్కా ప్రణాళికతో పూర్తి చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ మారే సమయంలో గూడూరు నియోజకవర్గం నుంచి వలసలు భారీగా ఉంటాయని అందరూ భావించారు. తెలుగుదేశం పార్టీ ఈ విషయంపై ధీమా వ్యక్తం చేసింది. వైకాపా ఖాళీ అన్న పరిస్థితి వచ్చింది. అయితే మురళీధర్ తన రాజకీయ చేతురతతో నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలను వలస వెళ్లకుండా కట్టడి చేసుకోగలిగారు. ఇప్పటివరకు ఆయన గ్రౌండ్ లెవెల్ లోనే ప్రతిపక్ష నేతల అంచనాలకు అందకుండా కార్యచరణతో ముందుకు సాగారు. ఈ క్రమంలో మేరిగ మురళీధర్ ప్రచారంలో వెనుక పడ్డారు అంటూ పుకార్లు చక్కర్లు కొట్టాయి. ఏకంగా పార్టీ అభ్యర్థి మురళీధర్ స్థానంలో మరో నేత ఎన్నికల్లో పోటీ చేస్తారంటూ ఊహాగానాలు పచార్లు కొట్టాయి. ఇదే అంశంపై రెండుసార్లు ప్రతిపక్షల నేతలు చేసేవి పుకార్లు మాత్రమే అన్న విషయం స్పష్టమైనది. అభ్యర్థి మారుతాడంటూ ప్రచారం జరుగుతున్న మొదటిసారి ఇడుపులపాయలో ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మేరిగ మురళీధర్ పేరును అధికారికంగా ప్రకటించారు. కొద్దిరోజుల తర్వాత మళ్లీ అభ్యర్థి మార్పు ఖాయమంటూ పుకార్లు షికార్లు చేసాయి. ఇదే సందర్భంలో తాజాగా జరిగిన నాయుడుపేట సిద్ధం సభలో మరోసారి ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మేరిగ మురళీధర్ భుజంపై చెయ్యి వేసి మరి ఆశీర్వదించాలని పిలుపునివ్వడం అభ్యర్థి మార్పు లేదని స్పష్టం చేసింది. దీంతో పార్టీ నాయకులు కార్యకర్తలు జోష్ పెరిగింది. దీనికి తగ్గట్టుగానే వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ప్రచారంలో జోరు పెంచారు. సీఎం జగన్ పర్యటన ముగిసిన తొలిరోజే చిట్టమూరు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. సుమారు పది పంచాయితీల్లో ఆ పార్టీ నాయకులను కార్యకర్తలను కలిసి ఎన్నికల్లో సమిష్టిగా ముందుకు

సాగుదామని పిలుపునిచ్చారు. ఈ సుడిగాలి పర్యటన పార్టీ క్యాడర్లో జోష్ నింపింది. మరొక పక్క కుమారుడు రేవంత్ చక్రవర్తి గూడూరు పట్టణంలో విడతల వారీగా 10 వార్డుల్లో ప్రచారాన్ని పూర్తి చేశారు. ఆ రూరల్ ప్రాంతాల్లో తండ్రి మేరిగ మురళీధర్, పట్టణ ప్రాంతంలో కుమారుడు రేవంత్ చక్రవర్తి చేస్తున్న ప్రచారంతో పార్టీ క్యాడర్లో జోష్ నెలకొంది. ఇలా ఎవరి అంచనాలకు అందని విధంగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఇలాంటి అనేక అంశాలను పరిశీలిస్తే మేరీగా మురళీధర్ పరిణితి చెందిన నేతగా మరోసారి నిరూపించుకున్నారు.

పరిణితి చెందిన నేత అనేది ఎందుకు మచ్చుకు కొన్ని ప్రభుత్వ కార్యక్రమం అయినా కూడా ఆసరా, చేయూత లాంటి పథకాల లబ్ధిదారుల సమావేశంలో నాయకులందరినీ భాగస్వామ్యం చేశారు. సుమారు ఈ కార్యక్రమాల ద్వారా 30 వేల మంది మహిళలతో మమేకమై చెప్పకనే ప్రచారాన్ని పూర్తి చేశారు.పార్టీ పరంగా జరిగే అన్ని బహిరంగ సభలు, ముఖ్యమైన సమావేశాల్లో కీలక పాత్ర పోషించారు

అంబేద్కర్ విగ్రహావిష్కరణ లాంటి కార్యక్రమాలకు కార్యకర్తలతో పాటు తాను ముందుండి నడిచారు.

ఇటీవల జరిగిన సిద్దం సభను సక్సెస్ చేయడంలో కూడా సమిష్టిగా సక్సెస్ సాధించారు ఇలాంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని అధిష్టానానికి కూడా మేరిగ మురళీధర్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ మంచి ఫలితాలను ఇస్తున్నట్టు ఐ పాక్ నివేదికలు పంపింది.

మితిమీరుతున్న ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను అరికట్టాలి.

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ దోపిడీ దందాలు.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,100 కు 07 రూపాయలు, 10,000 వేలకు 12,000 వేల రూపాయలు, ఒక లక్ష కు 6500 రూపాయలని అధిక వడ్డీ లు గుంజుతున్న డైలీ వీక్లీ మంత్లీ ఫైనాన్స్ దందాలు ఆర్థిక దోపిడికి మానశిక హింసకూ గురి అవుతున్న ఏజన్సీ వాసులను పేదలను చిరు వ్యాపారస్తుల ను ప్రైవేటు ఉద్యోగస్తుల ను కాపాడాలి. ప్రజల వద్ద వ్యాపారస్తులు తీసుకునే వడ్డీ న్యాయ బద్ధంగా ఉండాలి మీరు అత్యసకు పోయి అధిక వడ్డీ వసూలు చేస్తే మేము బాధితులను ఐక్యం చేసి పోరాటం చేస్తాం. అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేటు వడ్డీ వ్యాపారలను కట్టడి చేయాలి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్.

భద్రాచలం పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో చర్ల దుమ్ముగూడెం

భద్రాచలంలో ప్రైవేటు వ్యాపారస్తుల ఆగడాలు రోజు రోజుకీ మితి మీరుతున్నాయని అన్నారు పట్టణ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఈ వడ్డీదంతా కొనసాగుతుందని అన్నారు పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వారి రక్తాన్ని ఈ వ్యాపారులు జలగల పీలుస్తున్నారని అన్నారు చిరు వ్యాపారస్తు లైన తోపుడు బండ్లు చాటు చికెన్ చిల్లర దుకాణాలు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులనే లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాపారం కొనసాగుతుందనీ అన్నారు తమ వద్దకు అప్పుకు వచ్చేవారి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్కలా వడ్డీ వసూలు చేస్తున్నారనీ చిరు వ్యాపారస్తులు తోపుడుబండ్ల నిర్వాహకులు ఏరోజుకా రోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు పెట్టుబడుల కోసం డైలీ ఫైనాన్స్ వారిని ఆశ్రయిస్తూ ఉంటారు ఉదయం 900 ఇస్తే సాయంత్రానికి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారు అంటే రోజుకి ఒక్కొక్కరిపై 100 రూపాయలు వసూలు చేస్తున్నారనేది అర్థమవుతుంది మరికొందరు 9000 రూపాయలు ఇచ్చి ఒక్క వారంలో పదివేల రూపాయలు రూపాయలు వసూలు చేస్తున్నారు దీన్నిబట్టి చూస్తే ఈ దందా ఏ స్థాయిలో జరుగుతుంద నేది అర్థమవుతుంది సకాలంలో వడ్డీ అప్పు కట్టకపోతే వారి ఇంటిని భూమిని వాహనాలను తనకా పెట్టుకుంటున్నారు పోతున్న ఈ వ్యాపారం పూర్తిగా చట్ట విరుద్ధమైనటువంటిది అయినప్పటికీ ఇంత జరుగుతున్న అధికారులు ఏమి పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇది అత్యంత ధారణంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పరిగణిస్తుంది వెంటనే అధికారులు స్పందించి చట్టం విరుద్ధంగా నడుస్తున్న ఈ ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు వడ్డీ వ్యాపారం న్యాయబద్ధంగా ప్రజల వద్ద వడ్డీని తీసుకోవాలని పిలుపునిచ్చారు లేనియెడల కచ్చితంగా బాధిత ప్రజల తరఫున పోరాటం నిర్వహిస్తామని అన్నారు

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయన్న కొండ కౌశిక్, మోహన్ రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు

సింగరేణి కబడ్డీ జట్టుకు ఛైర్మన్ మరియు ఎండీ శుభాకాంక్షలు.

Shri.N.Balram,C&MD Congratulates Singareni Kabaddi Team on their entry into Semi Finals of Coal India level Competitions on

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,(సాయి కౌశిక్),ఏప్రిల్ 06,కోలిండియా స్థాయిలో జరుగుతున్న ఇంటర్ కంపెనీ క్రీడా పోటీలు సింగరేణి జట్టు ఫైనల్స్ కు చేరుకోవడం పై సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ వీడియో కాల్ ద్వారా సింగరేణి జట్టుకు తన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి జట్టులోని క్రీడాకారులు అందరికీ పేరు పేరునా అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, క్రీడా స్ఫూర్తితో ఆడుతూ సింగరేణి పేరును నిలపాలని ఆయన కోరారు. సంస్థ ఛైర్మన్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి అభినందించడం పై సింగరేణి క్రీడాకారుల ఆనందం వ్యక్తం చేశారు..

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా నిరసన దీక్ష

- రైతు నిరసన దీక్షలో సంద్ర వెంకటవీరయ్య.
- నిరసన దీక్షలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.

సికి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను కల్లూరులో సంద్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి, పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. వర్షాకాలం లో వానలు పడకపోయినా మూడు సార్లు సాగు నీరు అందించి రైతులను ఆదుకుంది కెసిఆర్ హయంలో ప్రభుత్వం అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు.

గ్రామ పంచాయితీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి.

ఐ యఫ్ టి యు జిల్లా నాయకులు అమర్లపూడి శరత్.

సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు వేలాది మంది మల్టీపర్పస్ కార్మికులు గా వివిధ విధులు నిర్వహిస్తూ గ్రామానికి సేవ చేస్తున్నారని అలాంటి కార్మికులకు గత మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వటం లేదని వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి, రుద్రాక్ష పల్లి,తదితర గ్రామ పంచాయతీలలో కార్మికులను కలిసివారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను గ్రామాలకు సేవ చేస్తున్నారని అలాంటి శ్రమజీవులకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలని లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాలని, కానీ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పంచాయతీలలో రెండు నెలల నుంచి ఐదు నెలల వరకు చిన్న గ్రామపంచాయతీలో ఏడు నుంచి ఎనిమిది నెలల జీతాలు రాని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని, ఇచ్చే జీతం అది కూడా నెల లు నేలలు రాకుంటే గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబం ఎలా గడుస్తాయని వాళ్ళు ఏం తిని బ్రతుకుతారనే సోయ ప్రభుత్వానికి ఉండాలని పనిచేయడం కోసం కార్మికులకు శక్తి కావాలి శక్తి కావాలి పనిచేసే సత్యం కావాలంట ఆహారం కావాలి కదా! అని వారు ప్రభుత్వని ప్రశ్నించారు.అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను,అప్పుడప్పుడు పై అధికారులు అడిగిన గ్రామపంచాయతీలో డబ్బులు లేవని కొందరు,కొత్తగా స్పెషలాఫీసర్ సంతకాలు కాలేదని కొందరు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదు అని మరి కొందరు ఎలా అనేక రకాల సాకులతో కార్మికుల కడుపులో కాల్చడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారు భావించారు. నెల నెల జీతాలు వచ్చే విధంగా గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధి బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామ్. వివక్షతను ప్రదర్శిస్తుందని వారు అన్నారు. ప్రతి నెల ఉద్యోగస్తులతొ పాటు గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా జీతాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు బొజ్జ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్మికులు వెంకటేశ్వరావు, రవి,లక్ష్మి, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు గా మహమ్మద్ ఖాన్..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్) ,ఏప్రిల్ 06, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమూద్ ఖాన్ ను నియమించారు. ఈ మేరకు శనివారం ఏఐసీసీ తెలంగాణ మైనారిటీ విభాగం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నియోజకవర్గాల వారీగా పరిశీలకు లను నియమించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యత అప్పగించినందుకు ఏఐసిసి,టిపిసిసి అధిష్టానానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కు కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు న నియామకానికి సహకరించిన ఏఐసీసీ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి,కి తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం ఇంచార్జ్ ఫర్హాన్ అజ్మీకి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య గారికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి ధన్యవాదాలు తెలుపుతూ తన శక్తి వంచన లేకుండా ఎంపీ బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని నియోజకవర్గాల పరిశీల కలుపుకొని ఐక్యంగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ALL INDIA CONGRESS COMMITTEE
(MINORITY DEPARTMENT)

దేశం అభివృద్ధి చెందాలంటే మోడీ మళ్లీ ప్రధాని కావాలి బిజెపి రాష్ట్ర నాయకురాలు శాంతా రెడ్డి

- కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తమ రెడ్డి
- దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు తథ్యం ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ తనయుడు నవీన్ గుప్తాలి

తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి:భారతదేశంలో అన్ని రంగాల అభివృద్ధి చెందాలంటే మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు శాంతా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణం సొసైటీలోని ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు కార్యాలయంలో బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుండి భారీ బైక్ ర్యాలీని ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతా రెడ్డి పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ భారీ బైక్ ర్యాలీ గూడూరు పట్టణ పురవీధులలో చేపట్టి ఎంపీ కార్యాలయం వద్ద ముగిసింది.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు శాంతా రెడ్డి మాట్లాడుతూ ప్రధాని పరిపాలనను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. భారతదేశంలో ఏ ప్రధాని చేయని సంక్షేమం,అభివృద్ధి పనులు ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించారన్నారు.నియోజక వర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ ను, తిరుపతి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు తనయుడు నవీన్ గుప్తా మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి ఫలాలు భవిష్యత్తు యువతకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు.భారతదేశంలో అత్యధిక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందన్నారు. జరగబోవు ఎన్నికల్లోదేశంలో,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు.ఈ ర్యాలీలో గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,జిల్లా నాయకులు సంజీవ నాయుడు,వాకాడు మండల పార్టీ అధ్యక్షులు వల్లీ ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు,నియోజక వర్గ కో కన్వీనర్ నరేంద్ర,భార్గవ్, రాష్ట్ర యువమొర్చా నాయుకులు మనోజ్ కుమార్,పార్టీ నాయుకులు మన్నెం శ్రీనివాసులు, యువమొర్చా నాయుకులు అన్నం కిరణ్,వినీష్,దాసరి వెంకటేశ్వర్లు,మధిర సునీల్,కటికాల సురేష్,రావుల శ్రీనయ్య, నాయుకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చేవూరు విజయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ సచివాలయ కన్వీనర్ల విస్తృతస్థాయి సమావేశం

తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి:ఈరోజు గూడూరు నియోజకవర్గం %ూ=% కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ చేవూరు విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ సచివాలయ కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు మరియు గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి శ్రీ మేరీగి మురళీధర్ పాల్గొన్నారుఈ విస్తృత సమావేశంలో గూడురు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అయిన శ్రీ మేరిగ మురళీధర్ విజయం కోసం సచివాలయ కన్వీనర్లు అందరూ బాధ్యతగా ఐక్యమత్యంతో బూతు కమిటీలు మరియు గృహ సారుదులు మరియు స్థానిక నాయకులు తోసమన్వయం చేసుకుంటూ. పార్టీ గెలుపు కోసం దిశ నిర్దేశం చేయటం మరియు బూత్ కమిటల నిర్యాహణ.గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సచివాలయ జే సి ఎస్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి పట్టణ సచివాలయ కన్వీనర్ కాంద్ర నారాయణరెడ్డి మగ్గదూంభాయ్ దాసరి వెంకటేశ్వర్లు అజీజ్ ఖాన్ జలీల్ బాయ్ బాబు విజయ్ కిషోర్ రెడ్డి కనుమూరు సుప్రియ రెడ్డి అన్నం మురళి మల్లికార్జున అల్తాఫ్ వెంకటేశ్వర్లు కిషోర్ రెడ్డి బాలినేని రమేష్ షంషేర్ చింతం రెడ్డి సురేష్ రెడ్డి కాలేష తదితరులు పాల్గొన్నారు

తుక్కుగూడ జన జాతర సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 06:ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర మహాసభకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సభ విజయవంతం చేయడం కోసం ఆలేరు పట్టణం నుండి శనివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం. ఏ ఎజాజ్,ఆలేరు ఎంపీపీ గంధమాల అశోక్,ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు కొండరోజు వెంకటేశ్వర్,సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి,సీనియర్ నాయకులు విజయ్,ఉప్పలయ్య,
తాళ్లపల్లి మహేష్,కాసుల భాస్కర్, కార్యకర్తలు బయలుదేరడం జరిగింది...

తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభను విజయవంతం చేద్దాం

- కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 06:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభకు భువనగిరి పట్టణ 23వ వార్డు నుండి స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులను,కార్యకర్తలను అభిమానులను విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ రేణుక ప్రదీప్ మాట్లాడుతూ..భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి పట్టణ 35 వార్డుల నుండి కాంగ్రెస్ జన జాతర సభకు ప్రజలను తరలిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో 5 న్యాయ్ పథకాలను,25 గ్యారంటీ పథకాలను ఈరోజు సభలో శ్రీ రాహుల్ గాంధీ ప్రకటించిన వెంటనే గ్రామాలలో వార్డులలో ప్రతి ఇంటింటికి గడప గడపకు చేరవేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్న పథకాలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరుగుతుంది,దేశంలోనే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజల విద్యార్థుల సామాన్యులకు ఉపయోగపడే విధంగా తయారు చేయడం అందులో యువ న్యాయ్ కిసాన్ న్యాయ్ నారీ న్యాయ్ శ్రామిక న్యాయ్ ఎస్సీ దారీ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్ ఈశ్వర్ గోపే బాబు నరేందర్ రాము ప్రభాకర్ సాయి పోచయ్య యాదగిరి నరసింహ రావు జంగయ్య రాజు మాధవరెడ్డి ఉపేందర్ సిద్దిరాజు భాస్కర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఈపీ ఆపరేటర్స్ "సి" గ్రేడ్ వేకెన్సీల పదోన్నతుల భర్తీకి చర్యలు చేపట్టాలి.

మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్కి వినతిపత్రం అందజేసిన ఆపరేటర్లు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,కొత్తగూడెం రీజియన్ స్థాయిలో వివిధ ఓసీ గనులలో పనిచేస్తున్న ఈ పి ఆపరేటర్ల పదోన్నతులు ఖాళీలు భర్తీ చేయాలని, అదేవిధంగా మార్చి 4,5 తేదీలలో మణుగూరులో నిర్వహించిన బి గ్రేడ్ టెస్ట్ క్వాలిఫై అయినా ఆపరేటర్లలో కొంతమంది సీనియర్లు కూడా ఉన్నారని వారికి బ్యాడ్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు, కోరుతూ శనివారం ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు కొత్తగూడెం ఇల్లందు సత్తుపల్లి ఓసి గనులలో పనిచేస్తున్న "డి" గ్రేడ్ ఆపరేటర్లకు గ్రేడ్ టెస్టులు నిర్వహించి ఎక్స్ కావేషన్ క్యాటగిరి " సి" గ్రేడ్ పదోన్నతి కల్పించే బాధ్యత మణుగూరు ఏరియా యాజమాన్యానిదనీ ఇప్పటికే "బి" మరియు "ఏ" గ్రేడ్ ప్రమోషన్ టెస్ట్ లు నిర్వహిండం ప్రమోషన్ ఇవ్వటానికి చర్యలు ప్రారంభం అయ్యాయి కనుక "సి" గ్రేడ్ వేకెన్సీల ఖాళీలకు సంబంధించి స్పష్టత వచ్చినది దయచేసి సింగరేణి బొగ్గు మరియు ఓబి ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రధాన పాత్ర పోషించే ఈ పీ ఆపరేటర్స్ ప్రమోషన్ పాలసీ సమయానికి అమలు చేయాలని కొత్తగూడెం రీజియన్ స్థాయిలో 1-9-2023 మరియు 1-3-2024 నాటికి రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసి "డి" గ్రేడ్ ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించేందుకు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు, అదేవిధంగా ఏ గ్రేట్ మరియు బి గ్రేడ్ ప్రమోషన్ లెటర్లు త్వరగా అందజేయాలని కోరారు, జి ఎం సానుకూలంగా స్పందించిన పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు యస్ డి నా సర్ పాషా, కార్మిక నాయకులు మేకల ఈశ్వర్, ఆపరేటర్లు నన్నే వేణి నరేష్, కోడిపుంజుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ చాంప్స్ ఒలంపియాడ్ పరీక్షలలో వి.వి.విద్యాలయ విద్యార్థుల ప్రతిభ.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ : లిటిల్ చాంప్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన తెలుగు మరియు మ్యాక్స్ రాష్ట్ర స్థాయి ప్రతిభ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ వంశీకృష్ణ అభినందించారు. లిటిల్ చాంప్స్ మ్యాక్స్ ఒలంపియాడ్ నందు ఎస్ దేవి శ్రీవల్లి మూడో తరగతి నుండి రాష్ట్రస్థాయి ఐదవ ర్యాంకు డి తారక్ శ్రీమాన్ ఆరవ తరగతి నుండి రాష్ట్రస్థాయి 13వ ర్యాంకు ఆర్ అనీష్ అభినవ్ నాలుగవ తరగతి నుండి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిధంగా లిటిల్ చాంప్స్ వారు నిర్వహించినటువంటి తెలుగు ప్రతిభ పరీక్ష నందు కె వకుల్ సత్యకుమార్ ఐదవ తరగతి నుండి రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు ఎస్ లక్ష్మీలహరి పదవ తరగతి నుండి రాష్ట్రస్థాయి ఆరవ ర్యాంకు మరియు జి ఈశ్వరి పదవ తరగతి నుండి రాష్ట్రస్థాయి తొమ్మిదవ ర్యాంకు ఎస్ నేహా సంజన ఏడవ తరగతి నుండి రాష్ట్రస్థాయి 14వ ర్యాంకు యశ్వంత్ మూడో తరగతి నుండి మరియు లక్ష్మీ సృజనా శ్రీ 8వ తరగతి నుండి తెలుగు ప్రతిభా పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ తో పాటుగా క్యాష్ అవార్డు, పుస్తకాలు మరియు మెమంటో బహుకరించడం జరిగింది. తెలుగు ఉపాధ్యాయిని ప్రమీల రాణి పాల్గొన్నారు ఈ విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుఅభినందించారు.

కురుమ సంఘం మండల అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ ఎన్నిక

సి కే న్యూస్ రాజాపేట (మహమ్మద్ జహంగీర్) ఏప్రిల్ 6 : కురుమలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో, సమాన వాటా దక్కాలని కురుమలను చైతన్య పరుస్తూ గత రెండు నెలలుగా మండల పరిధిలోని గ్రామాలన్ని తిరుగుతూ గ్రామ కమిటీలను పూర్తి చేసుకొని శనివారం రాజపేట మండల కేంద్రంలోని భజన మందిరంలో సమావేశమై మండల కురుమ సంఘం అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ ను ఎన్నుకున్నారు . గౌరవ సలహాదారులుగా జూకంటి ప్రవీణ్ కుమార్, మీస బాల మల్లయ్య, చిన్నం బాలరాజ్, గౌరవాధ్యక్షులుగా పుప్పాల నరసయ్య, గౌర బక్కయ్య, పోసుకొండ రాములు, ఉపాధ్యక్షులుగా, గవ్వల సిద్ధేశ్వర్ ,రేగు సిద్ధులు, బల్ల శ్రీకాంత్,, ప్రధాన కార్యదర్శిగా బింగ్గి కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా పోసిగొండ కిష్టయ్య, ఏమ్మ భాస్కర్, కార్యదర్శులుగా మైల మల్లేశం, జన్నే సిద్ధులు, కోశాధికారిగా బోడ పట్ల అశోక్, యువజన విభాగం అధ్యక్షులు కాకర్ల ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రావుల ఉపేందర్ లను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఊరేగింపుగా విగ్రహాలు తరలింపు.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక జవహర్ నగర్ శ్రీకృష్ణ మందిరం ఈనెల 13వ తేదీన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంగా పున ప్రతిష్ట చేయనున్న నేపథ్యంలో తమిళనాడులోని మహాబలిపురం నుంచి తీసుకువచ్చిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తరలించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక రథం లో విగ్రహాలను తరలిస్తుండగా ఆ వాహనానికి నీళ్లు వారపోసి కొబ్బరికాయలు కోటి విగ్రహాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు.

సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలాల నుండి తుక్కుగూడ జన జాతర సభకు బస్సులు మరియు కార్లతో భారీగా బయలుదేరిన సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు.

ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించిన బిజెపి శ్రేణులు.

సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో బిజెపి శ్రేణులు పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. అనంతరం రేజార్ల గ్రామంలో లంచ్ బైటేక్ కార్యక్రమం లో భాగంగా మూడు పోలింగ్ కేంద్రాల్లో బూత్ అధ్యక్షులతో కలిసి సమావేశాన్ని నిర్వహించినారు.
దేశ నిర్మాణంలో భాగంగా సమర్పిత భావంతో, అకుంఠిత దీక్షతో కృషి చేస్తూ,దేశానికి పునర్వైభవం తీసుకొచ్చి, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీలో సభ్యుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను అని పాలకొల్లు శ్రీనివాసరావు అన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు , జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆచంట నాగస్వామి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , దేశి రెడ్డి సంజీవరెడ్డి , సాలి కృష్ణ స్వామి , షేక్ సుభాని , వందనం భాస్కర రావు , వేముల లక్ష్మీనారాయణ , కార్తీక్ యాదవ్, మధుసూదన్ రావు , ఇంకా ముఖ్య కార్యకర్తలు బూత్ ఆధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెడితే భయపడేది లేదు

డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

మంత్రులు ఉత్తమ్,జూపల్లి మతి భ్రమించి మాట్లాడుతున్నారు :సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ మంత్రి

రైతులు కష్టాల్లో ఉంటే రేవంత్ రెడ్డి మాత్రం ఐపీఎల్ చూడడం సరికాదు

భారాస హాయంలో ప్రారంభించిన పనులు పూర్తి చేయాలి : కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి భారాస కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేదిలేదని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొల్లాపూర్ పట్టణంలోని ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోద్బలంతోనే భారాస కార్యకర్తలపై పోలీసులు అకారణంగా అక్రమ కేసులు పెట్టి,భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆర్ఎస్పి ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి, ఈ ప్రాంత సమస్యలు పట్టవన్న ఆయన వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. తుక్కుగూడ వేదికగా గత అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్,అటువంటి హామీలనే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చేందుకు సిద్ధమైందని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్లు నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరుగుతున్నాయని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్సు ఇవ్వలేని దద్దమ్మ ప్రధాని నరేంద్ర మోదీ అని ఆర్ ఎస్ పి ఆరోపించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్న బీజేపీకి మద్దతు ఇవ్వొద్దని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ ను ఆయన కోరారు. తనను పార్లమెంటుకు పంపిస్తే పేద ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ద్రోహులను ఓడించాలన్నారు.

అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా బెదిరింపులకు పాల్పడినా భారాస నాయకులు కలిసికట్టుగా రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాట్లాడుతూ....

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణరావు సాగునీటి ప్రాజెక్టుల్లో మిషన్ భగీరథ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపించడం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దురదృష్టకరమన్నారు. మంత్రి జూపల్లి హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, మిషన్ భగీరథ పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 20 శాతం పూర్తయితే 90 శాతం నిధులు డ్రా చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీ మంత్రివర్గంలో ఉన్నాడు కదా అని మాజీ మంత్రి ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు ను ప్రశ్నించారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఐపీఎల్ లో టోర్నీలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు మద్దతుగా భారాస నిరసన దీక్షలు కొనసాగుతాయని అన్నారు.గతేడాది సగటు వర్షపాతం కంటే 14 శాతం వర్షపాతం నమోదైన, తాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...

భారాస హాయంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు భారాస కార్యకర్తలపై కక్షసాదింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొల్లాపూర్ ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల, హార్టీకల్చర్ పాలిటెక్నిక్, మామిడి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతోపాటు మల్లేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి పనులను పూర్తి చేయకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ఢిల్లీలో అధికార ప్రతినిధిగా ఉండి కూడా ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.అంతకు ముందు కొల్లాపూర్ పట్టణంలో ఆర్ఎస్పీ రాకతో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు.ఈ సన్నాహక సమావేశంలో సీనియర్ నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, అభిలాష్ రావు,ఎంపీపీలు, రజిత, సోమేశ్వరమ్మ పలువురు జెడ్పీటీసీలు,ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తై క్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుర్రం కృష్ణ

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 06:తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఎన్నికలు నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో శనివారం నిర్వహించారు.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మాల్క కొమరయ్య ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుర్రం కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల పరమేశం ఏర్పుల శివప్రసాద్ టి మల్లేష్ గౌడ్ పి సుధాకర్ బాలయ్య ప్రవుల్ రెడ్డి లు గుర్రం కృష్ణ అభినందించారు..

ఘనంగా భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో కొప్పుల యాదిరెడ్డి జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యకర్తలతో ఘనంగా నిర్వహించినారు

బిజెపి పార్టీలోకి , బిఆర్ఎస్ పార్టీ నుండి ఏర్పుల శ్రీశైలం యాదవ్ ను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అవినీతి అక్రమాలకు తావు లేకుండా అందిస్తున్న పథకాలతో ఆకర్షితులవుతున్న ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలవాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని.. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుటుంబ పాలన అవినీతికి పాల్పడడం వల్లే ఆ పార్టీని శాసనసభ ఎన్నికల్లో బొంద పెట్టారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మోసం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి బిజెపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు.

ఈ సందర్భంగా బూత్ కమిటీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించి పార్టీ సీనియర్ నాయకులు శ్రీ నాగవల్లి సాగర్ గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లోడ లింగస్వామి గౌడ్, బూత్ అధ్యక్షులు మండల్లోజు శ్రీనివాసచార్యులు. సీనియర్ నాయకులు గుర్రం కుమారస్వామి. ఆకుల మహేందర్. కొప్పుల సాయి కృష్ణారెడ్డి, నాగవల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా ముగిసిన పాశం సంధ్యారాణి ఇంటింటికి పాదయాత్ర

తిరుపతి జిల్లా గూడూరు సి కె ప్రతినిధి:తిరుపతి జిల్లా గూడూరు 1వ పట్టణం నందు గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారాణి చేపట్టిన ఇంటింటికి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా చివరి రోజులో భాగంగా నాయకులు కార్యకర్తలతో కలసి సంబరాలలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి సంధ్యారాణి.పాశం సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ,ఒక్క ఛాన్స్ తో రాష్ట్రం ఎంత నష్టపోయిందో, రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలనకు నిరసనగా, రాష్ట్రాన్ని తిరిగి మరల అభివృద్ధి బాటలో నడిపించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని,చంద్రబాబు నాయుడి పాలన రావాలని, గూడూరు అభివృద్ధి కి లోకల్ గా సునీల్ కుమార్ గెలవాలని,గూడూరు 1వ పట్టణం నందు ఇంటింటికి చేపట్టిన పాదయాత్ర కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని, అందులో భాగంగా ఈరోజు పట్టణ నాయకులు కార్యకర్తలతో కలసి సంబరాలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వార్డుల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలందరూ చెబుతున్నారు ఒక్క ఛాన్స్ తో మేముమోసపోయామని,మద్యనిషేధం చేస్తానని మాట తప్పారని, యువతకి జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని మోసం చేశారన్నారు.అధికారంలోకి వచ్చి నప్పటి నుండి దోచుకోవడం దాచుకోవడం తప్ప ఇంకేం చేసింది ఈ ప్రభుత్వం అన్నారు.వారికి ఎదురు తిరిగితే తప్పుడు కేసులు పెట్టి , జైల్ లో పెట్టించడం చేసిందని,తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు ని జైలు కి పంపింది ఈ ప్రభుత్వం అన్నారు.ఇవన్ని ప్రజలు గమనిస్తున్నారని,రేపు జరగబోయే ఎన్నికలలో గూడూరు లో మీ సునీల్ కుమార్, రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ అధిక మెజారిటితో గెలుపొంది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అన్నారు.నా పాదయాత్ర కు సహకరించిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తకు,పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

నిత్యావసరాల వితరణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06,శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం మరియు శ్రీ రామాయణ పారాయణ సేవా సమితి (అమెరికా) వారి ఆధ్వర్యంలో స్థానిక భద్రాచలం పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో శనివారం నిరుపేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఆర్. కే. రామారావు, డి. వి. శంకరరావు, కొవ్వూరు సంతోష్, పామరాజు తిరుమలరావు, చిట్టే లలిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్లో పోషక అవగాహన సదస్సు.

చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పోషక అవగాహన సదస్సు శనివారం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నతమైన పదవులు ఉన్నతమైన ఉద్యోగాలు పొంది ఉన్నారని కొనియాడారు, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ప్రత్యేకత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని పలువురు ముందుకు వచ్చారు. అనంతరం పాఠశాల చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేసు పాక రేవంత్ దంపతులచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వై. వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, భవనం రాఘవ రెడ్డి, పాఠశాల కార్యదర్శి బళ్ళు మోహన్ కృష్ణ, మేడూరి వెంకట సుబ్రహ్మణ్యం, పివి నిరంజన్, కేతేపల్లి ప్రవీణ్ కుమార్, ఖమ్మం విభాగ్ సైక్షనిక ప్రముఖు చింతకింది కృష్ణమూర్తి, పోషకులు కమిటీ సభ్యులు, హితేషకులు, ఆచార్య బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి అఖిలభారత పద్మశాలి నిత్యన్న దాన సత్రం ధర్మకర్తగా రాచకొండ స్వామి

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 06:యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రంము ధర్మకర్తగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీ రాచకొండ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యాదగిరిగుట్ట పట్టణంలోని నిత్య అన్నదాన సత్రంలో శనివారం ఆ సంఘం రాష్ట్ర నాయకులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాచకొండ స్వామి మాట్లాడుతూ సత్రం తరపున పద్మశాలి కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించేందుకు మరియు సత్రం అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు నమ్మకంతో నియమించిన సభ్యులకు కుల బాంధవులకు చేనేత శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ పద్మశాలి సంఘం నాయకులు కుల బాంధవులందరికీ మరియు గ్రామ ప్రముఖులకు ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

పోలింగ్ ఆఫీసర్స్ కి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహణ

సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈరోజు మండల స్థాయి మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్స్ ఆలకుంట శ్రీనివాస్, యడవల్లి బిక్షమయ్య, బద్దం సంజీవ రెడ్డి, నరేందర్ రెడ్డి గార్లచే పోలింగ్ ఆఫీసర్స్ కి స్థానిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ పర్యవేక్షణ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనైనది. ఈ శిక్షణ కార్యక్రమానికి భువనగిరి %=ణూ% అమరేందర్ సార్ గారు విచ్చేసి పోలింగ్ ఆఫిసర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో పూర్తి సమాచారం తెలుసుకొని ఎలక్షన్ విధులు సక్రమంగా నిర్వహించగలరని తెలియజేశారు.ఇట్టి శిక్షణ కార్యక్రమానికి జిల్లా మాస్టర్ ట్రైనర్స్ నర్సి రెడ్డి గారు, హరినాద్ రెడ్డి గారు మరియు %వీ=×% లు కరుణాకర్ రెడ్డి, మనోహర్ మొదలగువారు హాజరైనారు.

ప్రజల ప్రాణాలు హరించే ఈ పరిశ్రమ మాకొద్దు అంటూ

ప్రజాభిప్రాయ సేకరణలో గగ్గోలు పెట్టిన పరిసర గ్రామాల ప్రజలు



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 06:

ప్రజల ప్రాణాలు హరించే ఈ పరిశ్రమలు మాకు వద్దు అంటూ పరిసర గ్రామాల ప్రజలు గగ్గోలు పెట్టారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 278లో సుమారుగా 15 యాక్టర్ల విస్తీర్ణంలో శ్రీనివాస ఎడిఫైస్ ప్రైవేట్ లిమిటెడ్ మెటల్ క్వారీతో నడిచే స్టోన్ క్రషర్ కర్మాగార పునరుద్ధరణకు ఆర్డీవో శ్రీనివాసులు పర్యావరణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పర్యావరణ అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 46 మంది పాల్గొన్నారు. అందులో పలువురు మాట్లాడుతూ ఈ కర్మాగారం వల్ల వాయు కాలుష్యం , శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం జరుగుతూ ఇక్కడ ప్రాంత ప్రజల జీవనం ప్రశ్నార్థకంగా మారిందని, వాయు కాలుష్యంతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు అనేక రోగాల బారిన పడ్డారని , పంటలు దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోతున్నారని, బ్లాస్టింగ్ ల వల్ల , ఇల్లు నేర్రే లు బాసి ప్రజలు నష్టపోతున్నారనీ , జల కాలుష్యంతో రోగుల పాడిన పడుతున్న మా మనవిని ఆలకించాలని అన్నారు. ఎన్జీవోస్ మాట్లాడుతూ ఈ మైనింగ్ పరిసర గ్రామాలైన లక్ష్మీపురం శ్రీనివాసపురం అబిరెడ్డిగూడెం సర్వారం గ్రామాలలో సిసి రోడ్లు గ్రంథాలయం మినరల్ ప్లాంటు అదేవిధంగా గ్రామాలలో రహదారులు వెంట చెట్లు నాటాలని గ్రామస్తులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వాటర్ ట్యాంకర్లు పెట్టి గ్రామాలలో నీటి వద్దని నివారించాలని ఈ కర్మాగార పరిసర ప్రాంతాలలో అనేక చెట్లపై దుమ్ము ధూళి ఉండటం చేత పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందని ఆ చెట్ల నుండి వచ్చే గాలి విషవాయువుల మారుతుందని వెంటనే ఆ చెట్లకు వాటర్ ప్రెస్ చేయాలని అదేవిధంగా కంట్రోల్ బ్లాస్టింగ్ చేయాలని గ్రావెల్ను సరఫరా చేసేటప్పుడు వాటిని కంటైనర్ లేక టార్పాలిన్ కప్పి తీసుకెళ్లాలని అలా చేయని యెడల రోడ్ల వెంట గాలికి దుమ్ము లేచి కాలుష్యం ఏర్పడుతుందని సి ఎస్ ఆర్ నిధులను నేరుగా ప్రభుత్వ అధికారులు గ్రామాలకు పంపి అభివృద్ధి చేయాలని కొంత ఎన్విరాన్మెంట్ రెవిన్యూ అధికారులు వీటిపై దృష్టి సారించాలని ఎది ఏమైన మైనింగ్ విస్తరణకు పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరి నోట వ్యతిరేకత వినిపిస్తున్న దృశ్య ప్రజల దృష్టి అర్థం చేసుకొని ఈ కంపెనీ పునరుద్ధరణ పనులను నిలిపివేయాలని అధికారులను కోరారు. ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మాట్లాడుతూ

విజయవాడ, గుంటూరు, హైదరాబాదు తదితర సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్జీవోలు పర్యావరణ ప్రేమికులుగా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలే తప్ప ఇక్కడి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా పరిసర ప్రాంత ప్రజల సమస్యలు తీర్చాలి అని అంటూనే కంపెనీకి కొంత అనుకూలంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు.

కంపెనీ నెలకొల్పిన ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజల అభిప్రాయాలకు గౌరవిస్తూ వారి అభిప్రాయాలకు అనుగుణంగా పర్యావరణ అధికారులు సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అధికారులు ఎన్జీవోస్ దళిత సంఘాల నాయకులు కంపెనీ యాజమాన్యం మరియు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 06:తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్షేత్ర స్థాయిలో పఠిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు.శనివారం నాడు ఆయన మున్సిపల్ కమీషనర్లు,ఆర్.డబ్లు.ఎస్. ఇంజనీర్లతో,ఎంపీడీఓలు,ఎంపీపీలతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా తాగునీటి పంపిణి, సరఫరా, పనులు, మరమ్మత్తులపై సమీక్షించారు. మిషన్ భగీరథ సరఫరా, పవర్ బోర్లు, చేతి పంపులే కాకుండా ప్రతి గ్రామంలో, వార్డులో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పెట్టుకోవాలని, రోజువారి పంపిణీ అందుకు తగిన విధంగా సరఫరా ఉండాలని, తేడా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని, సరఫరాలో సమస్యలుంటే గుర్తించాలని, ప్రతి ఒక్క ఇంటికి తాగునీటి సరఫరా కావాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో పేర్కొన్న విధంగా త్రాగునీటి సమస్యలు రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన ముఖ్యమని, గ్రామాలలో, అర్బన్ వార్డులలో ఏ ఒక్క బోరు కూడా పనిచేయకుండా ఉండకూడదని ఆదేశించారు. %ూణఖీ% ప్రత్యేక అభివృద్ధి నిధులు, గ్రామపంచాయతీ నిధులు, సంబంధిత శాఖల నిధులు బోర్లు, పైప్ లైన్ల మరమ్మతులకు వినియోగించుకోవాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, సమస్యలు వస్తే అధికారులందరూ సమన్వయంతో పరిష్కరించాలని,ప్రజలకు తాగునీటిని అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి పంపిణి, సరఫరా, మరమ్మత్తుల వివరాల ప్రతి అంశాన్ని నమోదు చేయాలని, రోజు వారి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.సమీక్ష సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఆర్.డబ్లు.ఎస్. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన మీసాల రామన్న.

మీసాల రామన్న సంఘం కార్యాలయాన్ని సందర్శించిన నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

పార్లమెంటులో బిఆర్ఎస్ జండా ఎగరడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి: ఆర్ఎస్పి.

నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:మీసాల రామన్న రికార్డింగ్ స్టూడియో, తెలంగాణ దండోరా కార్యాలయాన్ని, శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. మొట్టమొదటిసారి తెలంగాణ దండోరా కార్యాలయాన్నికి వచ్చిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారులతో కలిసి మీసాల రామన్న శాలువతో ఘనంగా సన్మానం చేశారు. తదనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంటు రాజకీయాల గురించి, వివిధ అంశాల గురించి చర్చించినట్లు మీసాల రామన్న తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, తెలంగాణ దండోరా నాయకులను ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అభిలాష్ రావు, బ్రహ్మయ్య, తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్రం ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బోల్లె విష్ణు మాదిగ, జిల్లా నాయకులు దర్శనాల సాయికుమార్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్, శ్రావణి, శిరీష, ప్రవళిక, మరియు తెలంగాణ దండోరా జిల్లా, తాలూకా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 06, కొత్తగూడెం లీగల్ :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం జిల్లా కోర్టులలోని సమావేశ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ వసంత్ మాట్లాడుతూ.. ప్రతి కేసు వివరాలు,కేసులలో వారెంట్లు పెండింగు, వారెంట్లు అమలుపరచు విధానము, వారెంట్స్ అమలుపరచలేని వాటిలో జామినిదారులకు నోటీసులు ఇవ్వాలని, సాక్షాలకు వచ్చిన సాక్షిలను ప్రతి కేసులో త్వర త్వరగా ప్రవేశపెట్టాలని,కేసుల తుది తీర్పుకు సహకరించాలని, పాత కేసులలో త్వర త్వరగా సాక్షులను ప్రవేశపెట్టాలని, ఐపీసీ కేసులు, ఫోక్ సో కేసులు, చెక్కు కేసులలో వారంట్లను త్వరితగతిన అమలు పరచాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండ వదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ,, సుపరింటెండెంట్ అఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్లు వెలగల నాగిరెడ్డి, రావి విజయ్ కుమార్, డి సి ఆర్ బి డి ఎస్ పి ఎమ్.మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పి ఎండి అబ్దుల్ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను, అసిస్టెంట్ సూపర్డెంట్ ప్రొబేషన్ %ఽ% ఎక్సైజ్ బి.కరంచంద్, కొత్తగూడెం త్రీటౌన్ సిఐ కే. శివ ప్రసాద్, సైబర్ క్రైమ్ సీఐ ఎస్. జితేందర్, గుండాల సిఐ ఎల్ రవీందర్, టేకులపల్లి సీఐ టి.సురేష్, అశ్వరావుపేట సిఐ కే. జితేందర్, పాల్వంచ సీఐ వి.వినోద్ కుమార్, ఏడుల్ల బయ్యారం సీఐ టీ కరుణాకర్, భద్రాచలం టౌన్ ఎస్ఐ వై సంజీవరావు, ఇల్లందు ఎస్ హెచ్ ఓ టి కరుణాకర్, పోలీసు అధికారులు,ఏఎస్ఐలు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, కోర్టు లైజన్ ఆఫీసర్లు , జిల్లా కలెక్టర్ ఆఫీస్ లీగల్ సూపరింటేడెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం, కొత్తగూడెం మున్సిపల్ ఆర్ ఐ ప్రసాద్, ఆర్ అండ్ బి ఏ ఈ, తదితరులు హాజరయ్యారు

ఆగి ఉన్న లారీని ఢీకోన్న బైకిస్ట్ .

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సత్తుపల్లి మండలం పాకలగూడంకు చెందిన ఎస్కేమైబు సత్తుపల్లిలో పని నిమిత్తం బైక్ పై వస్తుండగా మాధురి ఫంక్షన్ హాల్ వద్ద ఫ్లైఓవర్ మీద బ్రేక్ డౌన్ అయిన లారీని గమనించకుండా వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మైబు కాలు విరగ్గా క్షతగాత్రుడుని సత్తుపల్లి ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

అనుమానస్పదంగా సెక్యూరిటీ వాహనం

సి కే న్యూస్ రిపోర్టర్ శ్రీపతి, గూడూరు తిరుపతి: ఓ సెక్యూరిటీ వాహనం అనుమానాస్పదంగా చెన్నై వైపు వెళు ్తండగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో బంగారు, వెండి వాహనంలో ఉన్నట్లు చిల్లకూరు ఎస్సై అంజిరెడ్డి గుర్తించారు. అనంతరం వాహనాన్ని చిల్లకూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనంలో ఉన్న వారిని విచారిస్తున్నారు.

కేశవరాజు కుంట లోని 30 కుటుంబాలు వైసీపీ పార్టీ లో చేరిక

06ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య)

శనివారం ఒంగోలు శాసనసభ్యులు బాలనేని శ్రీనివాసరెడ్డి స్వగృహం నందు వైఎస్ఆర్సిపి యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో 3వ డివిజన్ కేశవరాజు కుంట నుండి 30 కుటుంబాలు జనసేన మరియు టిడిపికి పార్టీకి చెందిన కార్యకర్తలు వైఎస్ఆర్సిపి పార్టీకి కండువా కప్పుకొని మద్దతు తెలపటం జరిగింది.

యశ్వత కుటుంబానికి అక్షిత ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత.....

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 06:హన్మకొండ జిల్లా, ఖాజీపేట్ మండలం, బాపూజీ నగర్ కాలనీ లో ఉంటున్న తోకల సర్వేశ్ – ప్రేమలతల కూతురు యశ్వత మానసిక స్థితి సరిగ్గా లేక వింత రోగం సోకి సరిగ్గా నడవలేను స్థితిలో ఉందని, ఏదైనా సహాయం అందించాలని వారి తల్లితండ్రులు కోరడంతో వారికి అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000/– ఆర్థిక సహాయం అందించటం జరిగింది...దాతలు ఎవరైనా వారి కుటుంబానికి సహాయం చేయాలనుకుంటే యశ్వత తండ్రి : 6300812559 నంబర్ కు సంప్రదించవలసిందిగా కోరుతున్నాం..

డబుల్ ఇస్మార్ట్ పై రామ్ క్లారిటీ ఇదే!

హైదరాబాద్ పెన్ పవర్: ఎనర్జిటిక్ స్టార్ రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాధ్ దర్శకత్వంలో తెరెక్కుతోన్న 'డబుల్ ఇస్మార్ట్' ఇప్పటికే రిలీజ్ అలస్యమైన సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసి మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్లు ముందుగా ప్రకటించారు. కానీ షూటింగ్ అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ కూడా వేగంగా జరగకపోవడంతో రిలీజ్ వాయిదా వేసారు. అప్పటి నుంచి చిత్రాన్ని ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అన్న దానిపై స్పష్టతో లోపించింది. మరోవైపు ఏపీలో ఎన్నికలు కూడా సమీపించిన నేపథ్యంలో సినిమా ఇప్పట్లో రిలీజ్ అవుతుందా? అన్న సందేహాలు తెరపైకి వచ్చాయి. ఎన్నికలకు ముందు అంటే మార్చి ముగింపు లేదా? ఏప్రిల్ ఆరంభంలో రిలీజ్ అవ్వాలి. ఆ తర్వాత కల్కి లాంటి పాన్ ఇండియా సినిమా రిలీజ్ కి ఉంది. ఆ సినిమా రిలీజ్ ముందు అయితే సినిమా కిల్ అయ్యే వకాశం ఉంది. అందుకే ఈ రెండు నెలల్ని వదిలేసినట్లు కనిపిస్తుంది. తాజాగా చిత్రాన్ని జూన్ కి వాయిదా వేస్తున్నట్లు రామ్ తాజాగా ప్రకటించాడు. జూన్ లో రిలీజ్ చేస్తున్నట్లు అధికారికంగా తెలిపాడు. దీంతో రిలీజ్ పై సస్పెన్స్ వీడింది. జూన్ లో స్టార్ హీరోల చిత్రాలేవి రిలీజ్ కి లేవు. ఈ నేపథ్యంలో అన్నితేదీలు చూసుకుని జూన్ కి వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ మొదలు పెట్టిన తర్వాత ఇంత ఆలస్యంగా పూర్తి చేయడం అన్నది పూరి జగన్నాధ్ కెరీర్ లో ఇదే తొలిసారి. సాధారణంగా రెండు..మూడు నెలల్లోనే పూరి ఏ సినిమా షూటింగ్ అయినా చుట్టేస్తాడు.కానీ వైఫల్యాలు ఎదురవ్వడంతో డబుల్ ఇస్మార్ట్ కోసం ఎక్కువ సమయం కేటాయించి చేస్తున్నాడు. దీంతో షూటింగ్ ..సహా పోస్ట్ ప్రొడక్షన్ కూడా డిలే అవుతుంది. ఈ చిత్రాన్ని పూరి జగన్నాధ్ – చార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాలో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమా 2019 లో రిలీజ్ అయిన 'ఇస్మార్ట్ శంకర్' కి సీక్వెల్ గా రూపొందిస్తోన్న సంగతి తెలిసిందే.

కాల్విన్ క్లీన్ లోదుస్తులలో దిశా పటానీ స్టన్స్



రీతూ వర్మ ఆరాధ్య ఫోటోలు

కల్కి.. మళ్లీ అవే తప్పులా?

ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రియులంతా ఎంతో కాలంగా వెయిట్ చేస్తున్న మూవీ కల్కి 2898 ఏడీ. ఇంటర్నేషనల్ లెవెల్ లో సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రంగా నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేస్తున్న ఈ ప్రాజెక్టు దాదాపు రూ.600 కోట్ల బడ్జెట్ తో రూపొందుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ సరసన దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ స్పెషల్ పాత్రలో కనిపించనుంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ తో పాటు అనేక మంది ప్రముఖులు.. కల్కి మూవీలో నటిస్తున్నారు. హాలీవుడ్ చిత్రాల తరహాలో ఫ్యూచరిస్టిక్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమా.. వేసవి కానుకగా మే9వ తేదీన విడుదల కానున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం.. మే 13వ తేదీ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడుతుందని వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు కల్కి సినిమా రిలీజ్ పోస్ట్ పోన్ పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఒకవేళ మే 9నే కల్కి రిలీజ్ అవుతుందని అనుకుంటే.. 35 రోజులు మాత్రమే ఇంకా మిగిలి ఉన్నాయి. మేకర్స్ ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్స్ ఇవ్వలేదు. కనీసం పాటలు, టీజర్ కూడా రిలీజ్ చేయలేదు. అలా అని కొత్త రిలీజ్ డేట్ కూడా ప్రకటించలేదు. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. మే 9న రిలీజ్ చేయాలనుకుంటే ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని అంటున్నారు. పాన్ ఇండియా మూవీ కనుక భారీ స్థాయిలో సినిమాను ప్రమోట్ చేయాల్సి ఉందని, సమయం మించిపోతుందని చెబుతున్నారు. కనీసం కొత్త రిలీజ్ డేట్ అయినా ప్రకటించాలని కోరుతున్నారు. గత ఏడాది డిసెంబర్ లో వచ్చిన సలార్ మూవీ విషయంలో జరిగిన తప్పులను రిపీట్ చేయొద్దని రిక్వెస్ట్ చేస్తున్నారు. అప్పట్లో సలార్ విడుదల తేదీని సరైన టైమ్ కు ప్రకటించకపోవడం వల్ల ఆ సినిమాకు రూ.100–150 కోట్ల నష్టం వచ్చిందని వార్తలు వచ్చాయి. సలార్ ఆలస్యం అవ్వడం వల్ల పలు చిత్రాలు కూడా నష్టపోయాయి. దీంతో ఆ తప్పులు కల్కి మేకర్స్ చేయొద్దని రిక్వెస్ట్ చేస్తున్నారు ఫ్యాన్స్. సరైన రిలీజ్ డేట్ ను ఎంచుకోవాలని కామెంట్స్ పెడుతున్నారు. మరి ఈ చిత్రం విడుదల విషయంలో మేకర్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.